# గిజుభాయి

సమగ్ర సాహిత్యం

3



## మీరు ఉపాధ్యాయులైతే

## ప్రాథమిక భాషా శిక్షణ

## బాలల శిక్షణ

ప్రజాశక్తి బుక్‌హౌస్

# గిజుభాయి

## సమగ్ర సాహిత్యం

## ౩

మీరు ఉపాధ్యాయులైతే...

ప్రాథమిక భాషా శిక్షణ

బాలల శిక్షణ

ప్రజాశక్తి బుక్‌హౌస్

1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాద్-20. ఫోన్ : 27660013

తెలుగు : ఎ.జి.యతిరాజులు

ప్రచురణ సంఖ్య : 953

ప్రథమ ముద్రణ : జూలై, 2005

వెల : రు. 80/-

టైటిల్ : శ్రీరామ్ కారంకి

ప్రతులకు

ప్రజాశక్తి బుక్‌హౌస్

1-1-187/1/2, చిక్కడపల్లి

హైదరాబాద్-20. ఫోన్ : 27660013

బ్రాంచీలు

హైదరాబాద్, విజయవాడ,

విశాఖపట్నం, తిరుపతి, ఖమ్మం,

హన్మకొండ, నల్గొండ, గుంటూరు

ముద్రణ

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

# విషయసూచిక


ముందుమాట ........................................................ 7

గిజూభాయి జీవిత ఘట్టాలు ........................................ 10


## (I) మీరు ఉపాధ్యాయులైతే


భూమిక ............................................................ 13

నీ బుద్ధిని ఉపయోగించు.............................................. 15

చక్కటి పఠనం....................................................... 17

రంగుల పరిచయం .................................................. 18

చాడీలు చెప్పే పిల్లలు................................................ 20

బాలలు – కథలు .................................................... 22

వ్యక్తిగత వికాసం...................................................... 24

'కాద'నే ధైర్యం ....................................................... 28

పిల్లలతో సంభాషణ ................................................. 32

పిల్లల అవయవాల పరిశుభ్రత........................................ 37

గణితం.............................................................. 38

గణితం ఎందుకు రాలేదు?........................................... 40

'వీడు నన్ను చూచి చెడిపోతున్నాడు'.................................. 41

నేను చదివిన కాలం – మా బాబు చదువుతున్న కాలం........ 44

నీకు ఎన్ని సార్లు చెప్పాను! ........................................ 48
ఎక్కడి నుంచి వచ్చి వుంటుంది? ................................ 50
ఒక పరిశీలన................................................................ 52
నేను ఎందుకిలా ఆలోచిస్తాను?............................... 53
తప్పులు వెదక్కండి! .................................................. 55
ఇన్‌స్పెక్షన్ ....................................................................... 58
రెండు పాఠశాలల పరిశీలన....................................... 61
ఇంటికి వెళ్ళనిచ్చేది లేదు ........................................... 63
నా పాఠశాలలో ఇలా జరగదు ...................................... 66
కిటికీ అద్దం పగులగొట్టేశాడు..................................... 68
ఈ జానకీరామ్‌ను ఏమి చేయాలి? ............................. 71
బాల సాహిత్య పఠనం .................................................. 74
లక్ష్మీశంకర్ మాస్టారి బాధ ......................................... 79
అయ్యోపాపం, మాస్టారు గారు! .................................. 82
విద్యాధికారి కలలు ...................................................... 84
ఇది నిజంగా ఉంటుందా?.............................................. 87
ఏడ్పించే మాస్టారు ....................................................... 89
ఒక ఉపాధ్యాయుడు ..................................................... 92
బాలలకు మనం ఎలాంటి కథలు చెప్పరాదు.................. 95
తపాలా పెట్టె .................................................................. 97
నచ్చని పరీక్ష..................................................................... 100
పిల్లలను కొట్టే కాలం గతించిపోయింది....................... 102
చరణ్‌కు చెంప దెబ్బ ...................................................... 104
శ్యామ్‌సుందర్ మాస్టారు ................................................. 106
పరీక్షా ఫలితాలు ............................................................... 109
హోమ్ వర్కు....................................................................... 111
స్వచ్ఛంధ పని దీనినంటారు.............................................. 114
ప్రేమాజ్ఞ.......................................................................... 116
తరగతిలో.......................................................................... 119

## (II) ప్రాథమిక భాషా శిక్షణ

భూమిక ........................................................ 123

**ప్రథమ భాగం : వ్రాత శిక్షణ**

1. మూల అక్షరాల శిక్షణ ........................................ 127
2. చలన మూలాక్షరాలు........................................ 130
3. గుణింతాల శిక్షణ ........................................ 132
4. కార్డు ముక్కల పఠనం ........................................ 133
5. పదాల నోటు బుక్కు ........................................ 137
6. సంయుక్తాక్షరాల శిక్షణ........................................ 139
7. ఆదర్శపఠనం ........................................ 142
8. పాఠశాలలో పఠనం........................................ 145
9. మౌనపఠనం ........................................ 148
10. మౌఖిక పఠనం ........................................ 150
11. ఇతర పఠనాలు ........................................ 152

**ద్వితీయ భాగం : వ్రాత శిక్షణ**

1. రేఖా చిత్రణ........................................ 155
2. డిక్టేషన్........................................ 157
3. అక్షరాల శిక్షణ ........................................ 159
4. పద విచ్ఛేదం ........................................ 161
5. చక్కటి వ్రాత ........................................ 165
6. లేఖారచన ........................................ 167
7. వ్యాసరచన ........................................ 170

**తృతీయ భాగం : పద్య శిక్షణ**

1. పద్య శిక్షణ........................................ 177
2. పద్యం, పాట, కవిత ఎలా నేర్పాలి?.................... 182

**చతుర్థ భాగం : వ్యాకరణ శిక్షణ**

1. వ్యాకరణం ........................................ 191

## (III) బాలల శిక్షణ

నేపథ్యం ........................................................... 197

### మొదటి అధ్యాయం

**1. నా దృష్టిలో మాంటిసోరి పద్ధతి**

1. మాంటిసోరి పద్ధతి నాకెలా పరిచయమైంది? ....... 203
2. క్రొత్త దృష్టి : క్రొత్త వెలుగు .............................. 205
3. శిక్షణలో ఆధునిక భాగస్వామ్యం ....................... 206
4. సైన్సులో ఆధునిక భాగస్వామ్యం ....................... 208
5. మనస్తత్వ శాస్త్రంలో ఆధునిక భాగస్వామ్యం .......... 210
6. సామాజిక శాస్త్రంలో ఆధునిక దృక్పథం............... 212
7. ధార్మికత .................................................. 222

### రెండవ అధ్యాయం

2. బాల జగత్తు ఆవిర్భావం.................................... 226

### మూడవ అధ్యాయం

3. బాల మందిర ఉద్దేశ్యం ...................................... 243

### నాల్గవ అధ్యాయం

4. బాల గృహం .................................................. 255

### ఐదవ అధ్యాయం

5. మాంటిసోరి పద్ధతి అంటే ఏమిటి? ........................ 269

# మీరు ఉపాధ్యాయులైతే

:: 1 ::

# నీ బుద్ధిని ఉపయోగించు

నేను న్యాయవాద పట్టా పుచ్చుకున్న తర్వాత ఆఫ్రికాకు వెళ్ళి అక్కడి ఒక ఆంగ్లేయ అడ్వొకేటు వద్ద ఉద్యోగం చేశాను. ఆయన పేరు మిస్టర్ స్టీవెన్స్. ఆయన ఎంత మృదువైన వ్యక్తో అంత కఠోర వ్యక్తి కూడా. ఎంత ఉదారుడో అంత కఠినమైన వాడు కూడా.

నేను భారతదేశం నుంచి అప్పుడే కొత్తగా ఆఫ్రికాలో అడుగుపెట్టాను. నాకు ఆ ఉద్యోగం కూడా కొత్తదే. ఆఫీసు పని నాకు సరిగ్గా రాదు. ఇక్కడ బట్టీలు పెట్టి ప్యాసై అక్కడ ఉద్యోగం వెలగబెట్టవలసిన సమయం వచ్చినప్పుడు స్వతంత్ర బుద్ధితో ఆలోచించి పని చేసే అలవాటే లేకపోయింది. నేను మాటిమాటికీ స్టీవెన్స్ గారిని అడుగుతూవుండేవాడిని, 'సార్, ఈ బోర్డు ఎక్కడ తగిలించమంటారు?'

సార్, చెప్పేవాడు, 'నీ బుద్ధిని ఉపయోగించు (యూజ్ యువర్ బ్రెయిన్)'

నేను నా బుద్ధిని ఉపయోగించినప్పుడు పని సజావుగా జరిగిపోయేది.

'మిస్టర్ జాన్సన్ ఏ హోటల్‌లో మకాం చేసి వున్నారు సార్? నేను ఆయనను కలవడానికి ఏ దారిలో వెళ్ళాలి సార్?' అని నేను అడిగితే స్టీవన్స్ అన్నారు, 'నీ బుద్ధిని ఉపయోగించు, నన్నెందుకు అడుగుతున్నావ్?'

సార్‌కు ఏదైనా పనిబడితే నాతో చెప్పేవారు 'బ్యాంకుకు వెళ్ళి ఈ పని చేసుకురా' లేదా 'ఫలాన, ఫలాన వారిని కలిసి, ఫలానా ఫలానా విషయాలు నిశ్చయం చేసుకురా' అనే వారు.

'అవి ఎలా చేయడం సార్?' అని నేను ప్రశ్నించేవాడిని.

ఇందుకు కూడా ఆయన జవాబు మామూలుగానే వుండేది.'నీ బుద్ధిని ఉపయోగించు'

ఈ విధంగా ఆయన నా బుద్ధిని పనిలో పెట్టి అలవాటు చేశారు. నేడు నేను స్వయంగానే నా బుద్ధిని ఉపయోగిస్తున్నాను. కానీ ఆ రోజుల్లో నా బుద్ధిని నేను ఉపయోగించే అలవాటు నాకు లేదు. కారణం నేను భారతదేశంలో బానిస విద్యాపద్ధతిలో విద్యనభ్యసించాను గనుక. నా పట్ల నాకే విశ్వాసం వుండేది కాదు. చెప్పిన పని చేయటమే నాకు వచ్చు. అంతకు మించి నేను ఏమీ చేయలేని స్థితిలో వున్నాను.

దీనికి కారణమేమిటి? కారణం ఇదే. చిన్నప్పటి నుంచే నా బుద్ధి బానిస బుద్ధి అయిపోయింది. నేను ఏమి చేయాలన్నా ఒకరిని అడిగే చేస్తూ వచ్చాను. నాకు అర్థం

కాకున్నా ఆలోచించే అవకాశం ఇవ్వకుండానే మా ఉపాధ్యాయులు ఏమి నేర్పారో అదే నేర్చుకోవలసి వచ్చింది. నాకు నాకన్నా పెద్దవారిచ్చిన ఆజ్ఞలను శిరసా వహించి నెరవేర్చాల్సే వచ్చింది. నాకు పాఠశాలలోనూ, ఇంటిలోనూ కూడా ఇదే నేర్పారు. ఇందువల్ల స్వతంత్రంగా ఆలోచించడమే నాకు తెలియదు కూడా. నేను నా బుద్ధిని ఉపయోగించవలసిన సందర్భాలలో అంతా నాకు బదులు నా తల్లిదండ్రులో, ఉపాధ్యాయులో మాత్రమే తమ బుద్ధిని ఉపయోగించి నాకు ఉత్తర్వులు జారీ చేస్తుండేవారు. అలాంటి పరిస్థితిలో నా బుద్ధిని నేను ఎలా ఉపయోగించుగలుగుతాను? అందువల్లే మిస్టర్ స్టీవెన్స్ దగ్గర నేను చీవాట్లు వినవలసి వచ్చింది.

ఇలాగే మనందరం కూడా మన బాలలను బానిసలుగా తయారు చేస్తున్నాం. పెద్దలైన మనం ఇళ్ళలోనో, పాఠశాలల్లోనో నియమాలను, వాటిని పాటించే పద్ధతులను మన చేతుల్లోనే వుంచుకుంటున్నాం. పిల్లలు ఏమి చేయాలన్నా మనల్ని అడిగే చేయాలని ఏర్పాట్లు చేసుకున్నాం. ఈ పరిస్థితి కొనసాగినంతవరకు మన బాలల స్వతంత్ర బుద్ధిని మనమే నాశనం చేస్తూవుంటాం.

ఇలాగే మనం బాలలకు అలవాటు చేస్తే వారిలో ఇదే గట్టి ప్రవృత్తిగా మారిపోతుంది. ప్రతి విషయం వారు పెద్దలను అడిగే చేస్తూపోతారు. ఇందువల్ల వారి స్వతంత్ర ప్రవృత్తి నశించిపోతుంది. స్వతంత్ర ప్రవృత్తి లేని బాలలు బానిసలైపోతారు. బానిసలకు సొంత బుద్ధి వుండదు. బానిస తన బుద్ధిని ఉపయోగించటానికి నిరాకరిస్తాడు. ఎందుకంటే బుద్ధిని ఉపయోగించడానికి వాడు భయపడతాడు. తమ సొంత బుద్ధిని ఉపయోగించలేకపోవడం వల్ల వారు ఆత్మ విశ్వాసం కోల్పోతారు. అందువల్ల వారి స్వతంత్రులుగా కాక పరాధీనులుగా తయారవుతారు.

మనం పిల్లలకు అనేక విషయాల్లో సొంత నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛను ఇవ్వాలి. ఒక వేళ వారు మనల్ని సలహాలు అడిగినా మనం సలహాలు ఇవ్వడానికి నిరాకరించాలి. ఒక సారి పిల్లల్లో పరాధీనత వచ్చేస్తే వారు సొంతంగా ఆలోచించటానికి గడగడ వణకిపోతారు. వారిని మనం సొంతంగా నిర్ణయాలు తీసుకునే వాతావరణంలో పెంచాలి. ఒక వేళ పిల్లలు ఎప్పుడైనా మనల్ని 'దీనికి ఏమి చేద్దాం?' అని అడిగినప్పుడు మనం కూడా వారిని అదే ప్రశ్న అడగాలి 'ఔను, దీనికి ఏమి చేద్దాం?' మనల్ని బాలలు వేసే ప్రతి ప్రశ్న వెనుక తప్పకుండా వారి ఆసక్తి వుంటుందని అనుకోవాల్సిన అవసరం లేదు. కొంతమంది పిల్లలు సమస్యలకు పరిష్కారాలు వెదకటానికి అలసత్వం చూపుతారు. కొంతమంది పరిష్కారాలు వెతికే శక్తినే కోల్పోయి వుంటారు. అలాంటి వారి బలహీనతను మనం మరింత పెంచరాదు. ఇందుకు బదులు మనం వారి కోసం మన బుద్ధిని ఉపయోగించరాదు.

మనం మిస్టర్ స్టీవెన్స్ చెబుతూవుండిన 'నీ బుద్ధిని ఉపయోగించు' అనే సూత్రాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. దానిని ఇతరులకు కూడా జ్ఞాపకం చేస్తూవుండాలి. పిల్లలు తమ బుద్ధిని ఉపయోగించవలసిన అన్ని సందర్భాలలో ఏ పరిస్థితులో కూడా మనం మన బుద్ధిని ఉపయోగించరాదు.

❖

:: 2 ::

# చక్కటి పఠనం

సామాన్యంగా చదవడం అందంగా వుండదు, చక్కగా వుండదు. మనం చదివే విషయ సామగ్రిలోని భావాలు వ్యక్తంకానప్పుడు ఆ చదువు నిరర్థకమే అవుతుంది. కనుక పఠనంలో గంభీరత, మంచి కంఠం, ధ్వనిబలం, స్పష్టత, శుభ్రత మున్నగు నైపుణ్యాలు, భావ వ్యక్తీకరణ, రసికత్వం మొదలగు కళలు కూడా నిండి వుండాలి. అర్థం చేసుకున్న పిల్లవాడు అందంగా చదవగలడని అనుకోవడం కూడా పొరబాటే.

అర్థం చేసుకోవడం, ఆ పఠన సామాగ్రిలోని రసాన్ని ఆస్వాదించడం విభిన్నమైన విషయాలు. ఒకరు మంచి రసికత్వంతో చదవవచ్చు. అయితే అందమైన పఠనంలో అతడు పరాజయం చెందుతాడు. రెండింటి కలయికే చక్కటి పఠనానికి నాంది అవుతుంది. సన్నాహం అనేది మన ప్రయత్నంతో సమకూరుతుంది. అయితే భావార్ద్రత పాఠకుడి అంతరంగం నుంచి ఉద్భవించాలి. మన సన్నాహం అరకొరగా వుంటే మన పఠనంలో నుంచి భావం కూడా అరకొరగానే వ్యక్తమవుతుంది. వ్యాకరణ సమ్మతంగా శుభ్రమైన భాష మాట్లాడే వ్యక్తి నత్తి నత్తిగా చదవినా కర్ణకఠోరంగా వుంటుంది. అలాగే బాగా తయారై చదివిన చదువు కూడా రసహీనంగానూ, కటువుగానే వుంటుంది.

నేడు పాఠశాలల్లో చక్కటి పఠనం అరుదుగానే వుంటుంది. దీనికి కారణం మన ఉపాధ్యాయులు, అధికారులు కూడా పఠనాన్ని కళా దృష్టితో చూడటం లేదు. పఠనం కూడా ఓ కళ. ఆ దృష్టితో దానిని నేర్పటానికి మన విద్యా కార్యక్రమంలో ప్రముఖమైన స్థానం ఇవ్వాలి. ఇంతవరకు పఠన సామగ్రిని అది ఎంతవరకు విద్యార్థులకు జ్ఞానాన్ని ప్రసాదిస్తుందో అనే దృష్టితోనే ఎంపిక చేయడం జరుగుతూవుంది. ఇది సరి కాదు.

సంగీతంలాగానే చక్కటి పఠనం ద్వారా కూడా చదువరి ఆనందం అనుభవించ గలడు. చెవులు వున్న ప్రతి వారు తమ చదువులో మధురిమలను ఆస్వాదించగలరు.

❖

:: 3 ::

# రంగుల పరిచయం

**పి**ల్లవాడు బాల్యం నుంచే రంగుల పట్ల ఆకర్షితుడవుతాడు. తల్లి ఒడిలో కూర్చొన్న పసిబిడ్డ కూడా తన లేత లేత చేతులతో ఎదురుగా రంగురంగులతో కనబడుతున్న చిత్రాలను లేక రూపాలను పట్టుకోవడానికి ప్రయత్నిస్తూవుంటాడు. వాటిని చూచి సంతోషంతో కిలకిలారావాలు చేస్తూవుంటాడు. పిల్లవాడి కళ్ళకు వెలుతురుకు మధ్య చిన్న చిన్న ఎర్రని, నీలపు రంగు గాజు ముక్కలను వుంచి చూడండి. వాడు ఎంత సంతోషపడిపోతాడో గమనించండి. వాడు తన చిన్న శరీరాన్ని కదిలిస్తాడు. ఎగిరి దూకుతాడు. మనం ఆ గాజు ముక్కలను అక్కడి నుంచి తొలగించగానే వాడి సంతోషం కూడా అదృశ్యమైపోతుంది.

బాలలకు పూల మధ్యలో వుండడమంటే మహా ఇష్టం. పూలను సేకరించడమంటే కూడా వారికి ఎంతో సంతోషం. పిల్లవాడు రంగురంగుల్లో వున్న జంతువులను, జీవరాశులను, సీతాకోక చిలుకలను గంటల తరబడి విసుగు విరామం లేకుండా చూస్తూవుండిపోతాడు. వాటిని ఇష్టపడతాడు. ఆకాశంలో మారుతున్న రంగులను చూస్తూ కాలాన్ని కూడా మరచిపోతాడు. ఇంటి నుంచి బయటకు రాగానే రంగురంగుల వస్తువులు వాడిని ఆకర్షిస్తాయి. వాటిని చూడాలనే ఉద్దేశ్యంతో కూడా వున్న మనల్ని కూడా ఆచోటే ఆపివేస్తాడు. పిల్లలు తమ బట్టల గురించి మాట్లాడినప్పుడల్లా మొదట బట్టల రంగుల గురించే మాట్లాడుతారు. తర్వాతే డిజైన్ల గురించి చెబుతారు. రంగు బొమ్మలతో వున్న పుస్తకాలు, రంగురంగులతో వున్న ఇంటి సామాగ్రి, బొమ్మలు, ఇవన్నీ కూడా రంగుల కారణంగానే పిల్లలకు ఇష్టమైన వస్తువులవుతాయి. ఏ వస్తువులోనైనా వారు మొదట రంగులను చూస్తారు. తర్వాతే వాటి ఆకారాల గురించి ఆలోచిస్తారు. చిత్రాలను చూసేటప్పుడు కూడా వారు వాటిలోని రంగులను తప్ప మరి వేటినీ చూడరు. వారిని మనం ప్రశ్నించామంటే తాము రంగులను మాత్రమే చూచినట్లు, రూపాలను చూడనట్లు తెలియజేస్తారు. మార్కెట్‌లో ఏవైనా కొనడానికి వెళ్ళినప్పుడు కూడా వారు మొదట వస్తువుల రంగులను మాత్రమే పరికించి చూస్తారు.

పిల్లల్లో వున్న ఈ స్వాభావికమైన ప్రవృత్తిని మనం ప్రోత్సహించాలి. మనం వారిని రంగురంగుల వస్తువుల ప్రపంచంలోకి, కళా రూపాలలోకి మెల్లమెల్లగా వదలి వేయాలి. అంటే మెల్లమెల్లగా వాటిని పరిచయం చేయాలి. వారికి ఆ రంగుల పట్ల అభిరుచి పెరిగే

క్రమంలోనే కళారూపాలు, చిత్రప్రదర్శనశాలలు మున్నగువాటిని చూచి ఆనందించడం కూడా నేర్చుకోనారంభిస్తారు.

రంగుల పరిచయం పిల్లవాడికి ఆనందం కలిగించడమే కాక, వాడి కళాదృష్టి కూడా పెంపొందుతుంది. వాడు పెరిగి పెద్దవాడైన తర్వాత కళాకారుడు కాకపోయినప్పటికీ తనకున్న రంగుల పరిజ్ఞానంతో కళా రసికుడు కాగలుగుతాడు. కళలను ప్రశంసించగలిగే సామర్థ్యం సంతరింపజేసుకుంటాడు. ఇది కూడా ఒక లాభమే.

పిల్లలకు మనం రంగుల వాతావరణం నుంచే రంగులను పరిచయం చేయగలం. రంగుల పేర్లు నేర్పించడంతోనే ఈ పరిచయం పూర్తి కాదు. మన చుట్టు ప్రక్క వాతావరణాన్ని రంగులతో నింపడం వల్ల కూడా పిల్లలకు రంగుల పరిచయం కలగదు. రంగుల దృష్టితోనూ, ఆకారాల దృష్టితోనూ చూచినప్పుడు రంగుల దృశ్యాలు సహజంగానూ, ప్రకృతి సిద్ధంగానూ వుండాలి. ఆ మనోహరమైన రంగుల ప్రపంచాలు వారు తమదిగా చేసుకోగలగాలి. రంగుల ముక్కలు వారికి రంగుల పరిజ్ఞానం ఇవ్వలేదు. ఎందుకంటే ఆ రంగుల ముక్కలలో రంగులతో పాటు స్వాభావికమైన అలంకారం లేదా గంభీరత్వం వుండవు. వీటి నీడలు, ఉపనీడలు కూడా పిల్లలు చూసే అందమైన దృశ్యంలో కలగలసి వుండాలి.

రంగుల వాతావరణం కూడా వ్యవస్థీకృతంగా వుండాలి. అనగా మంచి ఏర్పాట్లతో వుండాలి. అందవిహీనమైన రంగుల చిత్రాల వల్ల, వస్తువుల వల్ల రంగుల వాతావరణం ఏర్పడదు. పిల్లల కళ్ళెదుట ప్రతి రంగుగల వస్తువు స్పష్టంగా కనబడాలి. ఆ చోటకు అనుకూలమైన రంగైనా, ప్రతికూలమైన రంగైనా అవి రెండూ సమపాళ్ళలో వున్నప్పుడు పిల్లల కంటికి ఆనందదాయకంగా మంచి వాతావరణాన్ని ఏర్పరచగలదు. అలాంటి వాతావరణంలో పిల్లల కళ్ళు సహజంగానే రంగుల పరిచయం పొందగలుగుతాయి.

ఈ విషయంలో మనం శ్రద్ధ వహించాల్సిన అవసరం వుంది.

❖

:: 4 ::

# చాడీలు చెప్పే పిల్లలు

**చా**లా మంది పిల్లలు ఒకరిపై ఒకరు చాడీలు చెప్పుకోవడం మనం చూస్తున్నాం. ఒక తల్లి తన ముగ్గురు పిల్లలకు అది చేయరాదు, ఇది చేయరాదు అని నిషేధాజ్ఞలు జారీ చేస్తుంది. ఆ ముగ్గురిలో ఇద్దరు ఆ ఆజ్ఞలను జవదాటుతూవుంటారు. మూడవ వాడు తల్లి దగ్గర మంచివాడని పేరు సంపాదించుకోవడానికి తన ఇద్దరు సోదరులు తల్లి మాటకు విరుద్ధంగా నడుచుకుంటున్నారని గూఢచారిలాగా తల్లికి చాడీలు చెబుతుంటాడు. అలాగే పాఠశాలలో కూడా కొందరు విద్యార్థులు తమ సహ విద్యార్థులపై ఉపాధ్యాయుల వద్ద చాడీలు చెబుతూవుంటారు. అయితే వారిని ఇతర విద్యార్థులు అసహ్యించుకుంటారు, చాడీకోరులని చీదరించుకుంటారు. తమనుంచి బహిష్కరిస్తారు కూడా. పిల్లలు ఇలా చాడీలు చెప్పడం మనం ఇష్టపడం. అయితే వారిని ఎలా మంచి దారికి తేవాలో ఆలోచించాల్సిన అవసరం వుంది.

పిల్లలు రకరకాల స్వభావాలతో వుంటారు. అత్యధిక మంది పిల్లలకు చాడీలు చెప్పే అలవాటు వుండదు. వారిలో న్యాయం పట్ల ప్రేమ తప్పకుండా వుంటుంది. వారు స్వభావసిద్ధంగానే తమ ఎదుట జరిగే ఏ అన్యాయాన్ని కూడా సహించలేరు. మన ఇళ్ళలో కూడా ఒక పిల్లవాడు క్రమశిక్షణా రాహిత్యంగా నడుచుకుంటూవుంటే మరో పిల్లవాడు పెద్దలకు ఆ పిల్లవాడిపై ఫిర్యాదు చేస్తాడు. అలాగే పాఠశాలలో కూడా ఉపాధ్యాయుడు విధించే నియమాలను ఉల్లంఘించే విద్యార్థి అంటే ఆ ఉపాధ్యాయుడికి ఆగ్రహం కలుగుతుంది. అలాంటి విద్యార్థిపై మరో విద్యార్థి ఉపాధ్యాయుడి వద్ద ఫిర్యాదు చేసినప్పుడు ఆ విద్యార్థిని మనం చాడీలు చెప్పే వాడు అని అనలేము. తరగతిలోని ఇతర పిల్లలు వాడిని చాడీలకోరు అని ఎగతాళి చేసినప్పుడు ఉపాధ్యాయుడు ఓపికగా వారిని మందలించాలి. వారు తమ తప్పు తెలుసుకునేటట్లు చేయాలి.

ఎక్కువ మంది విద్యార్థులు సహజంగానే చాడీలు చెప్పేవారు కారు. అయితే కొన్ని సందర్భాల కారణంగా స్వార్థపరత్వంతో చాడీలు చెప్పే వారుగా తయారవుతారు. అందరు పిల్లలు ఒకేలాగున్నా ఒకడికి తనపై ఫిర్యాదు వచ్చినప్పుడు ఆ తప్పులు ఇతరులపై నెట్టివేస్తాడు. అలా తప్పించుకోజూస్తాడు. ఉదాహరణకు ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పిల్లలు తమ ఇంటిలో నుంచి వారి తల్లి దాచి వుంచిన ఫలహారాలను దొంగలించి తినడానికి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Gijubhai+3**

* * *